తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
బుధవారం, 22 మే 2024
పేజీల్-12

## చిత్తవుతున్న ధాన్యం రైతులు

### దళారులను ఆశ్రయిస్తున్న రైతన్న

**ఆదిలాబాద్,మే21:** ఎన్నిచర్యలు తీసుకున్నా,అధికారులు పర్యవేక్షిస్తున్నా రైతుకు దళారుల బెడద తప్పడం లేదు. గత్యంతరం లేని రైతులు మధ్య దళారులకే విక్రయిస్తున్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఏటా సమస్యలు ఎదుర్కొంటున్నా వారిని పట్టించుకోవడం లేదు. అకాల వర్షాలతో పంట దెబ్బతిని దిగుబడి తగ్గిందని ఓ వైపు ఆందోళన చెందుతుంటే మరోవైపు పంట కొనుగోళ్లు లేక కలవరపడుతున్నాడు. నిబంధనల పేరిట ప్రభుత్వరంగ సంస్థలు ఇబ్బంది పెడుతుంటే.. దళారులు ధర తగ్గించి పంట కొనుగోలు చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో జిల్లాల్లో దళారులది ఆడిందే ఆటగా మారింది. మొదట్లో పంట బాగానే ఉన్నా అకాల వర్షాల వల్ల పంట కొంత దెబ్బతింది. కొనుగోలులో అవకతవకలు

మిగతా 2లో..

# ప్రభుత్వం కొత్త కుట్ర



### వరి ధాన్యానికి 500 బోనస్ అన్నారు
### ఇప్పుడేమో సన్నవడ్లకే అంటున్నారు
### ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు
### బోనస్ పథకం.. బోగస్
### ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్,మే21:** తెలంగాణ రాష్ట్రంలో వరికి చెల్లించే బోనస్ అంశం తీవ్ర దుమారం రేపుతోంది. సన్నం వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేయడంతో విపక్షాలు దీనిపై విమర్శలకు పదను పెట్టాయి. ఇదే అంశంపై విపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. మేనిఫెస్టోలో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్యే హరీశ్ రావు గుర్తుచేశారు. ఇప్పుడు మాట మార్చి సన్న వడ్డకు మాత్రమే ఇస్తాననడం సరికాదని గుర్తుచేశారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండుతుంది. అన్నింటికి బోనస్ ఇవ్వాలంటే రూ.6 వేల కోట్ల భారం పడుతుంది. అందుకోసం సన్నం వడ్ల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని హరీశ్ రావు విమర్శించారు. ఇలా చేస్తే రూ.400 కోట్ల మాత్రమే ఖర్చువుతుందని వివరించారు. యాసంగిలో రైతులు సన్నం వడ్లు పండించరని హరీశ్ రావు గుర్తుచేశారు. పండించని వడ్లకు బోనస్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బోనస్ ఇవ్వకుండా ఉండేందుకు ప్రభుత్వం కొత్త కుట్రకు తెరతీసిందని విమర్శించారు. రైతు భరోసా కింద ఎకరాకు ప్రభుత్వం రూ.2500 ఇవ్వాల్సి ఉందన్నారు. వానాకాలానికి సంబంధించి ఎకరానికి

మిగతా 2లో..



## రాష్ట్రవ్యాప్తంగా చల్లబడ్డ వాతావరణం

### మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్,మే21: రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం చల్లబడింది. భారీ ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం కలిగింది. గత రెండు రోజుల నుంచి రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో వర్షాలు

మిగతా 2లో..

## మద్దతు ధరలకు కొనుగోళ్లు

### పలుచోట్ల అధికారుల ఏర్పాట్లు

**భద్రాద్రి కొత్తగూడెం,మే21:** గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం దిగుబడిపై అకాల వర్షాల ప్రభావం చూపాయి. అయితే తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరలకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనికి తోడు ధాన్యం మద్దతు ధర కూడా పెరిగినందున రైతులు ఎక్కువ శాతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయాలు జరిపే అవకాశాలు ఉన్నాయి. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు అన్ని సౌర్యాలు కల్పించారు. ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో సొమ్ములను జమ చేశారు. రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతుధర ఇచ్చిన కొను గోలు చేస్తోంది.

మిగతా 2లో..

## బిఆర్ఎస్ ఏడుపుగొట్టు రాజకీయాలు

### ఆరు గ్యారెంటీలతో ఉక్కిరిబిక్కిరి
### ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం
### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం,మే21:** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం చూసి బీఆర్ఎస్ ఏడుపు గొట్టు రాజకీయాలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాజీవ్ గాంధీ దూరదృష్టి వల్లే అగ్ర దేశాల సరసన భారత్ నిలిచిందని కొనియాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న విజయం ఖరారైందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం ఎస్.ఆర్.కన్వెన్షన్‌లో నియోజక వర్గ

మిగతా 2లో..

## టాలీవుడ్‌లో రేవ్‌పార్టీ కలకలం

- తెలుగు నటి హేమ పాల్గొన్నట్లు ఆధారాలు
- బెంగళూరు సిటీ కమిషనర్ దయానంద్ వెల్లడి
- డ్రగ్స్ నిర్మూలనలో కఠినంగా వ్యవహరిస్తామన్న మంత్రి
- బెంగళూరు రేవ్‌పార్టీతో హైదరాబాద్ పోలీసుల అప్రమత్తం
- ఫామ్‌హౌజ్ ఓనర్లకు హెచ్చరికలు జారీచేసిన పోలీసులు

బెంగళూరు/హైదరాబాద్,మే21: రేవ్ పార్టీ టాలీవుడ్‌లో కలకలం సృష్టిస్తోంది. నగర శివారులో నిర్వహించిన రేవ్ పార్టీలో తెలుగు నటి హేమ పాల్గొన్నట్లు బెంగళూరు సిటీ కమిషనర్ దయానంద్ స్పష్టం చేశారు. ఆమె సోమవారం విడుదల చేసిన వీడియో ఎక్కడి నుంచి తీశారో విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనడానికి పెద్ద మొత్తంలో ఫీజు వసూలు చేశారని.. దాదాపు వంద మంది పాల్గొన్నట్లు ఆయన చెప్పారు. ప్రజా ప్రతినిధులెవరూ పాల్గొనలేదని కమిషనర్ వెల్లడించారు. 'సన్ సెట్ టు సన్ రైస్ విక్టరీ' పేరుతో నిర్వహించిన ఈ పార్టీలో పాల్గొన్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై కర్ణాటక హోంమంత్రి జి.పరమేశ్వర

మిగతా 2లో..



# బిఆర్ఎస్ ఏడుపుగొట్టు రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..దేశంలో సాంకేతిక విప్లవం తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీదేనని తెలిపారుమల్లన్న అధికార పార్టీలో ఉన్న ఆయన గొంతు మూగబోదని చెప్పారు. శాసన మండలిలో మీ గొంతుకగా మల్లన్నను గెలిపించాలని కోరారు. రేవంత్ పాలనలో అన్ని రంగాలు సంతోషంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. బొనస్ అంటే తెలియని వారు సన్న వడ్ల బోనస్‌పై మాట్లాడుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



పేర్కొన్నారు. తెలంగాణ సంపద కొల్ల గొట్టిన కల్వకుంట్ల కుటుంబమే బ్లాక్ మెయిలర్స్.. అని తాను కాదని వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. ఉద్యమాల పురిటిగడ్డ ఖమ్మం అని తెలిపారు. అత్యధిక పట్టభద్రులు ఖమ్మంలో ఉన్నారని చెప్పారు. పట్టభద్రుల ఉప ఎన్నిక రావడానికి కారణమైన బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులు బనాయించిన మాజీ మంత్రి కేటీఆర్ నీతి కథలు చెబుతున్నారని అన్నారు. కేసీఅర్ పాలనలో తెలంగాణ ప్రజలు ఘోస పడ్డారని చెప్పారు. కేసీఅర్ హయాంలో ఉద్యోగులకు జీతాలు రాని దుస్థితి ఉందని, పెన్షనర్లు అవస్థలు పడ్డారన్నారు. కాంగ్రెస్ పాలనలో జాబ్ క్యాలెండర్‌తో నిరుద్యోగుల కలలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. తాను మంచోడు కాదని కేటీఆర్ సోషల్ మీడియా లో విష ప్రచారం చేయిస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు పట్టభద్రులు బుద్ధి చెప్పాలని తీన్మార్ మల్లన్న అన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా చల్లబడ్డ వాతావరణం

మొదటిపేజీ తరువాయి..

కురిశాయి. అయితే మరో రెండు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గురువారం రోజు నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల్, నారాయణపేట్, సూర్యాపేట, మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులతోపాటు ఈదురుగాలులు వీస్తూ పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది. కాగా ద్రోణి కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు సముద్ర మట్టం నుంచి విస్తరించిందని వివరించింది. ఆకాశం మేఘావృతమై ఉండనుందని వాతావరణ శాఖ తెలిపింది. నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.



# ప్రభుత్వం కొత్త కుట్ర

మొదటిపేజీ తరువాయి..

15 వేల రైతు భరోసాతోపాటు యాసంగి బకాయిలు కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని హరీశ్ రావు డిమాండ్ చేశారు. దొడ్డు వడ్లు కొంటారా? కొనరా? కొంటె ఎప్పటి నుంచి కొంటారో చెప్పాలని సూటిగా అడిగారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టమని తేల్చి చెప్పారు. ఇతర పంటల కొనుగోలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వం వడ్లు కొనకపోవడం వల్ల రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. రైతు వ్యతిరేక పాలన అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్(ట్విటర్) వేదికగా విమర్శించారు. ప్రచారంలో ప్రతిగింజకు బోనస్ అని ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అంటారా? అని ప్రశ్నించారు. ఇది కపట కాంగ్రెస్ మార్కు మోసం, దగా,



నయవంచన అన్నారు. నీరివ్వరు.. కరెంట్ ఇవ్వరు.. పంట కూడా సరిగా కొనుగోలు చేయరా? అని నిలదీశారు. రూ.15 వేలు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఏం అయ్యాయన్నారు. నమ్మి ఓట్లేస్తే గొంతు కోస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఫ్లలెప్లలెనా ప్రశ్నిస్తారు.. రైతన్నలతో కాంగ్రెస్ కౌంట్‌డౌన్ మొదలైందని పేర్కొన్నారు. ఆ పార్టీది ఓట్ల నాడు ఓ ముచ్చట.. నాట్లనాడు ఓ ముచ్చట అని ఎద్దేవా చేశారు. ప్రతి రైతుకు డిసెంబర్ 9నే రూ.2 లక్షల రుణమాఫీ అన్నారని.. ఇంకా అమలు చేయలేదని చెప్పారు. నేడు బోనస్ విషయంలో కూడా ప్రభుత్వ బోగస్ విధానాన్ని బయట పెట్టారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ గాలిమాటలతో గారడీ చేసిందని, లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు డబ్బాలో పడగానే తన నిజస్వరూపాన్ని బయటపెట్టిందని విమర్శించారు.

## అన్నిరకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

### సన్నవరికే ఇస్తామనడం సరికాదాదు మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

హైదరాబాద్,మే21: ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ ప్రభుత్వ తీరును బీజేపీ నేత, భువనగిరి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ తప్పు పట్టారు. వరికి బోనస్ ప్రకటన గురించి ప్రధానంగా ప్రస్తావించారు. సన్నం వడ్లకే బోనస్ ఇస్తామనడం సరికాదని అభిప్రాయపడ్డారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని సూచించారు. లేదంటే బాక్స్ బద్దలవడం ఖాయమని హెచ్చరించారు. రైతులతోపాటు విద్యార్థులను తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని బూర నర్సయ్య మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయి ఎందుకు విడుదల చేయడం లేదని అడిగారు. కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు రూ.4 వేల కోట్లు ఉంటాయ్.. ఫీజు రీయింబర్స్ మెంట్ మాత్రం చెల్లించరని మండిపడ్డారు. పేదలకు చేసిన చికిత్సకు సంబంధించి రూ.1400 కోట్ల ఆరోగ్య శ్రీ బకాయి కూడా పెండింగ్‌లో ఉందని ధ్వజమెత్తారు. ఉద్యోగుల డీఏను విడుదల చేయాలని, పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బూర నర్సయ్య గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ మరచిపోయారని విమర్శించారు. చేస్తానని చెప్పిన పనులను వెంటనే చేపట్టాలని కోరారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టారు. గత ప్రభుత్వం ఘనంగా ఉత్సవాలు నిర్వహించిందని గుర్తుచేశారు. మరోసారి దశాబ్ది ఉత్సవాలు అవసరమా..? అని బూర నర్సయ్య గౌడ్ ప్రశ్నించారు.

## నర్సింగ్ ఉద్యోగులకు జీతాలు లేవు

### వెంటనే చెల్లించాలన్న ఎమ్మెల్యే హరీష్‌రావు

హైదరాబాద్,మే21: కొత్తగా నియమితులైన 4 వేల మంది నర్సింగ్ ఆఫీసర్లకు నాలుగు నెలలుగా జీతాలు లేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అట్టహాసంగా వారికి నియామక పత్రాలు ఇచ్చినా జీతాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన 7 వేల మంది నర్సింగ్ ఆఫీసర్ల నియామక ఘనతను తన ఖాతాలో వేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం..నాలుగు నెలలుగా వారికి జీతాలు మాత్రం చెల్లించడం లేదని విమర్శించారు. ఎల్బీ స్టేడియం వేదికగా అట్టహాసంగా నియామక పత్రాలు అందించి గాలికి వదిలేసింది తప్ప, వారి జీత భత్యాల గురించి అస్సలు పట్టించుకోవడం లేదంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. దీంతో డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో నియమితులైన 4 వేల మంది నర్సింగ్ ఆఫీసర్లకు జీతాలు అందక అష్టకష్టాలు పడుతున్నారని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నట్లు లేని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలును తక్షణమే చెల్లించాలన్నారు.

# టాలీవుడ్‌లో రేవ్‌పార్టీ కలకలం

మొదటిపేజీ తరువాయి..

స్పందించారు. 'రేవ్‌పార్టీలో కోట్ల రూపాయల విలువైన కొకైన్, గంజాయి స్వాధీనం చేసుకున్నాం. రాష్ట్రాన్ని డ్రగ్స్‌ఫ్రీగా మార్చాలని చేసే ప్రయత్నాలు ఇతర రాష్ట్రాల డ్రగ్స్ పెడ్లర్ల వల్ల విఫలమవుతున్నాయి. ఈ కేసులో అరెస్ట్ చేసిన వారి నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తాం' అని తెలిపారు. బెంగుళూరు శివారులో ఓ వ్యాపారవేత్తకు చెందిన ఫామ్ హౌస్‌లో నిర్వహించిన రేవ్ పార్టీలో పలువురు తెలుగు టీవీ నటీనటులు, మోడళ్లు పట్టుబడిన విషయం తెలిసిందే. ఆ పార్టీలో తాను లేనని తెలుపుతూ హేమ ఓ వీడియో విడుదల చేశారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని.. తనపై వస్తోన్న వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. అయితే రేవ్ పార్టీలో పోలీసులు సంపాదించిన ఫోటోలోని డ్రెస్, వీడియోలని డ్రెస్ ఒకటే కావడంతో అనుమానాలు బలపడ్డాయి. ఇదిలావుంటే బెంగళూరు శివారులో రేవ్ పార్టీ ఉదంతం హైదరాబాద్‌లో ప్రకంపనలు రేపుతోంది. నగర శివార్లలోని ఫాంహౌస్‌లలో తరచూ డ్రగ్స్ పట్టుబడడంతో పోలీసులు కఠిన చర్యలకు దిగారు. రేవ్ పార్టీలు, అసాంఘిక కార్యక్రమాలకు



అవకాశం లేకుండా నిఘా ఉంచారు. ఫాంహౌస్‌ల యజమానులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాల రవాణా, విక్రయాలపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ పార్టీ కేసులో సినీ పరిశ్రమ సహా వివిధ రంగాల ప్రముఖుల పేర్లు బయటకు వచ్చాయి. ఈ పార్టీ వెనుక లింకుల్ని ఛేదించగా గోవా జైలులో ఉండే డ్రగ్స్ స్మగ్లర్ల పేర్లు బయటకొచ్చాయి. అంతకు ముందు టీఎస్ న్యాబ్ ఆధ్వర్యంలో రాజకీయ, సినీ ప్రముఖులపై కేసులు నమోదయ్యాయి. వరుస పరిణామాల దృష్ట్యా రేవ్ పార్టీని హైదరాబాద్‌లో కాకుండా బెంగళూరులో నిర్వహించినట్లు నగర పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రూ.50 లక్షల వ్యయంతో ఈ పార్టీ నిర్వహించిన వాసు నేపథ్యం, అతడి సంబంధాలపై దృష్టి సారించారు.

## మద్దతు ధరలకు కొనుగోళ్లు

మొదటిపేజీ తరువాయి..

అంచనాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జీసీసీ,ఐకేపీ, కోపరేటివ్ సొసైటీల ద్వారా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అందుబాటులోకి గన్నీ బ్యాగ్‌లను కూడా ఉంచారు. రైతులు విక్రయానికి తీసుకు వచ్చిన ధాన్యానికి వెంటనే పేమెంట్లు చేసేవిధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అన్నారు. ఇంకా కొన్ని ప్రాంతాల నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ప్రాజెక్టుల కింద వరి కోతలు జరగనందున చాలా ధాన్యం పొలాల్లోనే ఉండిపోయింది.

## చిత్తవుతున్న ధాన్యం రైతులు

మొదటిపేజీ తరువాయి..

జరుగకుండా ఉండాలనే ఆలోచనతో రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను కూడా జారీ చేశారు. మధ్య దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకోకుండా ఉండాలనే ఆలోచనతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయినా తేమశాతం పేరుతో తరుగు తీస్తున్నారు. అయితే అధికారులు నిబంధనలు పెట్టడంతో ఇప్పుడు పల్లెల్లోకి దళారులు వచ్చి నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇందులో కూడా కొందరు తూకంలో మోసానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# అంతర్రాష్ట్ర సిగరెట్ దొంగల అరెస్ట్

–ఎనిమిది లక్షల నగదు, కారు, మూడు సెల్ ఫోన్లు, గడ్డపార, ఒక స్క్రూ డ్రైవర్ స్వాధీనం





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ మే 21. అంతర్రాష్ట్ర సిగరెట్ దొంగలను కామారెడ్డి పోలీసులు మంగళవారం సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సరైన సమాచారంతో కామారెడ్డి ఏరియాలో గల సిరిసిల్ల బ్రిడ్జి వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా దొంగలను పట్టుకున్నట్లు కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ తెలిపారు. మంగళవారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిగరెట్ గోదాం నుండి సిగరెట్ డబ్బాలను దొంగలించినట్లు గోదాం యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించి పది పదిహేను రోజులుగా కామారెడ్డి పోలీసులు బృందాలుగా ఏర్పడి చివరికి మంగళవారం రోజున నిందితులను దొంగలను పట్టుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు అని తెలిపారు. ఏవన్ ముద్దాయి అయినా కుమవత్ భుందరాం ఇతడు రాజస్థాన్ కు చెందిన వ్యక్తి కాగా ప్రస్తుత నివాసం సంగారెడ్డి జిల్లా , పటాన్ చెరువులో కిరాణా వ్యాపారం చేసుకుంటాడని, ఎటు కుమార్ ఇతడు రాజస్థాన్ కు చెందిన వ్యక్తి ప్రస్తుతం హైదరాబాదులో డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. ఏ 3 కుమావత్ గన్శామ్ ఇతడు పరారీలో ఉన్నాడన్నారు. వీరి వద్ద నుండి నగదు ఎనిమిది లక్షలు, బ్యాంక్ అకౌంట్ లో 7,50,000, షిఫ్ట్ కార్, మూడు సెల్ఫోన్లో, ఒక గడ్డ పర, ఒక స్క్రూ డ్రైవర్ను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరు మొత్తంగా ఎనిమిది చోట్ల దొంగతనాలు చేశారని అందులో ఒకటి కర్ణాటక రాష్ట్రంలో చేయగా మిగిలిన ఏడు దొంగతనాలు తెలంగాణ రాష్ట్రంలో చేశారన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఎంతటి దొంగల నైనా పట్టుకోవడం సాధ్యమవుతుందని ఎవరైనా ఆపద సమయంలో కానీ అనుమానితులు కనిపించిన సమయంలో నేరం జరిగిన వెంటనే వందకు ఫోన్ చేయాలని లేదా సమాచారాన్ని దగ్గర పోలీస్ స్టేషన్కు అందించాలని అప్పుడే దొంగలను పట్టుకొనడానికి సులువుతుందని ఆమె అన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి వీరిని పట్టుకున్న కామారెడ్డి సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి, సిసిఎస్ఐ లు ఉస్మాన్, మహేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు సాహిద్, కిషన్, సురేందర్, పోలీసులు గణపతి, రాజేందర్, శ్రవణ్, హోంగార్డులు నరేష్, కరుణాకర్, రాజు, విశ్వనాథ్, నరేష్, విట్టలను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు.

## దోమకొండలో ఘనంగా
## దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక



కామారెడ్డి జిల్లా దోమకొండ , 21 మే ( ప్రజా జ్యోతి ) . దోమకొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం దివంగత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు . ఇందులో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రయ్యగారి అనంతరెడ్డి లు మాట్లాడుతూ: మన దేశ సాంకేతిక రంగ అభివృద్ధి కి , పరిపాలన లో సంస్కరణలు తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. దేశ సౌభ్రాతిత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని తెలిపారు . ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కును కల్పించి యువతను దేశ నిర్మాణంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. దేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు . రాజీవ్ గాంధీ స్ఫూర్తిని తీసుకొని ఆయన చూపిన మార్గంలో యువత నడిచి నవభారత నిర్మాణంలో తోడ్పడాలన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, మండల యువజన అధ్యక్షులు ఆశ బోయిన శ్రీనివాస్, ఎంపీటీసీ నిమ్మశంకర్ , మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, సి డి సి మాజీ చైర్మన్ ఐరేని నరసయ్య , సొసైటీ, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు రావులపల్లి నర్సారెడ్డి , నాయకులు ఆందెం శంకర్ రెడ్డి, కిష్టారెడ్డి, అబ్రబోయిన రాజు , రాజేందర్, కదిరి గోపాల్ రెడ్డి , సిద్దారెడ్డి , నారాయణరెడ్డి, కొండ రాములు, కలీం హసన్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

- ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు
- వైద్య చికిత్స తో పోరాడుతున్న గౌర్ (లంబాడా)అమ్మాయి
- లూపస్ ఎరిత్మోటొసిన్ అనే వ్యాధితో – దాతలు ఆదుకోవాలని తల్లిదండ్రుల ఆవేదన




కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 21 కామారెడ్డి మండల కేంద్రంలోని రాజమ్మ తండా ముని మనవరాలు అమ్మాయి లావణ్య ఎరిత్మోతోసిన్ వింత వ్యాధితో బాధపడుతున్న తమ బిడ్డను ఆదుకోవాలని అపన్నహస్తం కోసం ఎదురుచూపులు దయార్ధ హృదయాలను ఆదుకోవాలని కోరుతున్నారు.

**పూర్తి వివరాల్లోకి వెళితే..!**

రాజమ్మ తండా కి చెందిన రాజమ్మ ముని మనమరాలు భూక్యా లావణ్య లూపస్ తో బాధపడుతున్నారు. ఇప్పుడు ఆ అమ్మాయి పదోవ తరగతి చదువుతుంది. ఆ అమ్మాయికి వచ్చిన వ్యాధితో ఇప్పటివరకు తల్లిదండ్రులు కూడా పెట్టుకున్నా అన్ని రకాల ఆస్తిపాస్తులను తాకట్టు పెట్టి, కొన్ని అమ్మి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఖర్చు చేశారు. అయినా వ్యాధి నయం కాకపోగా మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సలహా మేరకు ఒక నిండు జీవితాన్ని బతికించడానికి ఆ కుటుంబం పడుతున్న తాపత్రయంలో భాగంగా అప్పన్న హస్తం కోసం ఎవరైనా దాతలు ఆదుకుంటారని కోరుతున్నారు.ఇప్పటి వరకు 10 లక్షల రూపాయలు అయ్యాయి. ఇప్పటివరకు దాతల సహాయంతో పది లక్షల వరకు సమకూరాయి మిగతా ఇంకా చికిత్సకు కావలసిన 20 లక్షలు కావాలి. అంటున్న వైద్య సిబ్బంది.ఇప్పటి వరకు ఆ కుటుంబం రూ.10 లక్షల అప్పు చేసి వైద్య ఖర్చులు చేశారు. బాధితుడు భూక్యా రాజమ్మ పెద్ద కొడుకు సీతారాం నాయక్ కొడుకు భన్సీ కి కొడుకు అనిల్ ,ఒక కూతురు లావణ్య ఉన్నారు.ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ కుటుంబానికి ఆదుకోవాలని కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే వారిది నిరు పేదరిక నేపథ్యం. పొద్దంతా పని చేస్తేనే కుటుంబం గడుస్తుంది. అటువంటి నిరుపేద కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది.విచిత్రమైన లూపస్ వ్యాధి సోకడంతో ప్రమాద దుస్థితి దాపురించింది.కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం , రాజమ్మ తండాకు చెందిన భూక్యా భన్సి (40)కూలి పని చేస్తూ భార్యాపిల్లలను పోషించుకుంటున్నాడు.అతని భార్య(32), కూతురు లావణ్య(15), కొడుకు అనిల్ (17),తన కూతురుకి వింత వ్యాధి ల్యూపస్ తో పదపడుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్ లో కిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు 10 లక్షల రూపాయలు ఖర్చు ఆయన కానీ నయం కాలేదు చికిత్సకు ఇంకా 30 లక్షలు కావాలన్నారు.ఇంత వరకు అప్పు సప్పు చేసి భార్య పైనున్న బంగారాన్ని సైతం కుదవపెట్టి చికిత్స చేపించారు.తన బిడ్డ ప్రాణాన్ని కాపాడలంటూ తల్లితండ్రులు ఆర్థిక సహాయం కొరకు ఎదురు చూపులు చూస్తున్నారు.

**సహాయం చేద్దాం**
**మానవత్వాన్ని చాటుదాం..!**

మనకు తెలియకుండా వృధాగా ఎంతో ఖర్చు పెడుతుంటాం ఆ నిరుపేద కుటుంబానికి మీరు చేసే చిన్నపాటి సహాయం ఆ కుటుంబం నకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిన వాళ్ళవుతారని వేయికళ్లతో ఎదురుచూపులు.భూక్యా బన్సి నాయక్ నిరుపేద కుటుంబానికి అండగా నిరువాలని ఒక నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దాతలు ఎవరైనా ముందుకు వచ్చి, తమ ఆర్థిక సహాయాలు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సేవాలాల్ సోషల్ సర్వీస్ ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవిలాల్ నాయక్ ప్రభుత్వం చొరవ తీసుకొని ఆ నిరుపేద గిరిజన బిడ్డ ను కాపాడాలని కోరుతున్నారు. సహాయం చేయదలచిన వారు ఈ క్రింది ఫోన్ పే/గూగుల్ పే నెంబర్లకు తమ ఆర్థిక సహాయాన్ని పంపగలరు మనవి చేస్తున్న బాధితులు, మీరు పంపవలసిన సహాయం భూక్యా అనిల్ నాయక్ 9515192549 గల నంబర్ కు సహాయం చేసి మానవత్వాన్ని చాటాలని, ఒక నిరుపేద అమ్మాయికి నిండు జీవితాన్ని కల్పించే మనోధైర్యాన్ని మనమందరం అందించాలని వారు కోరుతున్నారు.

## అల్లాపూర్ గ్రామానికి చెందిన
# తుకారం మద్యంమత్తులో ఉరివేసుకొని మృతి

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే ప్రజా జ్యోతి 21 జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడప్ గల్ మండలం లోని సోమవారం నాడు రాత్రి 8 గంటల సమయంలో మద్యం మత్తులో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పెద్ద కొడప్ గల్ మండలం లో చోటు చేసుకుంది. మృతుడు గైని. తుకారం (33) సంవత్సరాలు తండ్రి పేరు సాయిలు, తల్లి పేరు గంగవ్వ, తుకారాం యొక్క వృత్తి వంట మాస్టర్ హోటల్ పని చేస్తాడు. కులము మాల ఎస్సీ ప్రస్తుత నివాసం పెద్ద కొడప్ గల్, ఇతని యొక్క సొంత ఊరు కామారెడ్డి జిల్లా. పిట్లం మండలం అల్లాపూర్ గ్రామానికి చెందినవారు. కొన్ని రోజుల క్రితం పెద్ద కొడప్ గల్ లో ఇల్లు నిర్మాణం చేసుకొని అక్కడే ఉంటున్నారు. ఇతనికి ఇద్దరు భార్యలు ఒక భార్య పేరు సోని కాటేపల్లి గ్రామం, మొదటి భార్య పేరు రజిత అల్లాపూర్ గ్రామం, వివరాలోకి వెళ్తే మొదటి భార్యకు ఒక బాబు, రెండో భార్యకు ఒక బాబు, ఒక పాప, ఇతనికి ఆర్థిక పరిస్థితులు బాగా లేక మద్యానికి బానిసై ఆర్థిక పరిస్థితులు బాగా లేక జీవితం పై విరక్తి చెంది సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కొనారెడ్డి తెలిపారు. తండ్రి సాయిలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొనారెడ్డి పేర్కొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

– రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్తదాన శిబిరం

– జిల్లా ఎస్పీ సింధు శర్మ









**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ మే 21.** సమాజంలో పలు విషయాలకు భయపడుతూ కుటుంబం, పిల్లల పట్ల పలు జాగ్రత్తలు తీసుకుంటున్న, రోడ్డు ప్రమాదాల పట్ల భయపడడం లేదని, తద్వారా ప్రమాదాలకు గురై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందని గమనించి బయటికి వెళ్ళేటప్పుడుతప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబ రోడ్డున పడతారని హితవు చెప్పారు. మంగళవారం సదాశివనగర్ మండలం మర్కల్ లో సిపిఆర్, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన, శిక్షణ కార్యక్రమాలతో పాటు రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. పలువురు పొలిసు అధికారులు, సిబ్బంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని సదాశివనగర్ మండలం జాతీయ రహదారిలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని , గత సంవత్సరం జిల్లాలో 550 ప్రమాదాలు జరిగాయని అయినా ప్రజలు బయపడడంలేదని, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుచున్నాయని గుర్తించి రహదారుల ప్రక్కన గల డాబాలు, హొటళ్ళు, పాన్ షాప్ లు, రిపేర్ షాపులు, ఇతర దుకాణాలు, ప్రజలకు అవగాహన నిమిత్తం ఈ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. తాగి వాహనాలు నడపడం, హెల్మెట్, సేతు బెల్టు పెట్టుకోకపోవడం, అతివేగం, ఓవర్ టేక్ చేయడం, సామర్థ్యానికి మించి ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు తమ కళ్లెదుట ప్రమాదం జరిగిన వెంటనే మానవతా దృక్పధంతో వెంటనే స్పందించి బాధితులకు సహాయ చర్యలు చేపట్టి, వైద్య సహాయం అందించగలిగితే ఒకరి ప్రాణం కాపాడమన్న ఆత్మ సంతృపి కలుగుతుందని, ఆ కుటుంబం కూడా జీవితాతంతం గుర్తు పెట్టుకొని ఆశీస్సులు అందిస్తారని అన్నారు. అదేవిధంగా దైనందిన జీవన శైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పు ద్వారా చిన్న వయస్సులోనే గుండె పోటుకు గురవుచున్నారని , ప్రతి ఒక్కరు సిపిఆర్ పై కనీస అవగాహన కలిగి ఉండడం వల్ల , చుట్టుప్రక్కల గుండె పోటుకు గురైన వారికి వైద్య సహాయం అందేలోపు మనమే సిపిఆర్ చేసి బ్రతికించవచ్చని అన్నారు. సిపిఆర్ లో గుండె పై ఒత్తిడి చేయడం, శ్వాస ఇవ్వడం ద్వారా రక్త ప్రసరణ జరిగి 2,3 రేట్లు బ్రతికే అవకాశముందని అన్నారు. కాగా ప్రమాద సమయంలో, డెలివరీ సమయంలో రక్తం కావలసి ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు బాధ్యతగా రక్తదానం చేయవలసినదిగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఒకరికి ప్రాణాధానం చేయాలంటే మరొకరు రక్తం దాన చేయవలసి ఉంటుందని, ఇప్పుడిప్పుడే ప్రజలలో అవగాహన వస్తున్నదని, స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నారని, రక్తదానం చేయడంలో మన జిల్లా ముందున్నదని అన్నారు. అంతకుముందు జాతీయ రహదారుల అధికారులు, పోలీసులు ట్రాఫిక్ రూల్స్ పై, వైద్యాధికారులు సిపిఆర్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, ఫిజికల్ గా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ కాజల్, యెల్లారెడ్డి డీఎస్పీ, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, సిఐలు, ఎస్సై లు, పోలీసులు, వివిధ డాబాలు, హొటల్, పాన్ షాప్ యజమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# కాలభైరవ ఆలయంలో వైశాఖ మాస ప్రత్యేక పూజలు

– 101 రకాల స్వీట్లతో దర్శనమిస్తున్న స్వామివారు





**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 21** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో ని ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో కొలువైన శ్రీ కాలభైరవ స్వామి వారి నీ దక్షిణ కాశీగా పిలవబడుతూ భక్తులకు కొలిచిన వారికి కొంగు బంగారం గా స్వామివారికి భక్తులు ఆలయంలో మంగళవారం ప్రత్యేక వైశాఖ మాస సింధూర పూజల ను కూరగాయలతో స్వామివారి అలంకరించారు. భక్తులు ఈ ఆలయానికి వివిధ రాష్ట్రాల నుండి కూడా వస్తూ ఉంటారు. ప్రత్యేకంగా ఈ మంగళవారం స్వామివారికి రకరకాల సీట్లతో సుమారు 101 రకాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ సురేందర్, ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది నాగరాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా స్వయంభు లింగేశ్వర వార్షికోత్సవం





**నాగిరెడ్డిపేట్ మే 21(ప్రజా జ్యోతి)** మండలంలోని గోలిలింగాల గ్రామంలో మంజీర నది ఒడ్డున గల శ్రీ స్వయంభూ లింగేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సద్గురు మాధవనంద సరస్వతిస్వామి ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి వే 21** జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం చిన్న కొడప్ గల్ గ్రామ శివారులోని జాతీయ రహదారి ప్రక్కన బారడి పోశమ్మ గుడి వెనకాల బోయిని కిష్టయ్య అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలి వద్దకు చేరుకున్నారు. అతని తలపై బలమైన గాయం ఉండడంతో మృతి పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలి వద్దకు చేరుకున్నారు. అతని తలపై బలమైన గాయం ఉ ండడంతో మృతి పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హత్యనా..? లేదా ఇంకేమైనా జరిగిందా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గత తొమ్మిది నెలల నుండి పనిచేయని విద్యుత్ ట్రాన్స్ పార్మర్ బుడ్డి

**జుక్కల్ ఆర్సీ ప్రజా జ్యోతి మే 21** జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం రాంపూర్ గ్రామం లోని పది నెలలుగా పని చేయని ట్రాన్స్ఫార్మర్ బుడ్డి పట్టించుకోని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు రాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ట్రాన్స్ఫారం బుడ్డి గత తొమ్మిది నెలల నుండి పనిచేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు సమస్యను దృష్టికి తీసుకెళ్లగా లైన్మెన్ వచ్చి చూసి రిపేరు చేయిస్తానని చెప్పి వెళ్లాడు తప్ప ఇప్పటివరకు మ- రమ్మత్తులు చేయకుండా అలాగే ట్రాన్స్ఫార్మర్ మీ జీవంగా ఉండి పోవడంతో ట్రాన్స్ఫార్మర్ కింద ఉ న్న కరెంటు విద్యుత్తు కనెక్షన్లకు మరియు తాగునీటి నల్లాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇకనైనా కరెంట్ అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్ఫర్ బుడ్డిని రిపేరు చేయాలని లేదంటే ఆ బుడ్డి స్థానంలో కొత్తబుడ్డిని ఏర్పాటు చేసి కరెంట్ పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుచున్నారు.



# పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 21.** జూన్ 3 నుండి 13 వరకు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని, పరీక్షలకు హాజరయ్యే 869 మంది విద్యార్థులు కోసం కామారెడ్డి, బాన్సువాడ మండల కేంద్రాలలో ఒక్కో కేంద్రంలో పరీక్షలు నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ మినహా అన్ని పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు జరుగుతాయని, ఆ పరీక్షలు మాత్రం ఉదయం 9. 30 నుండి 11 గంటల వరకు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. జూన్ 3 న ఫస్ట్ లాంగ్వేజ్, 5న సెకండ్ లాంగ్వేజ్, 6న థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లిష్, 7న మాథ్స్ పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. కాగా జూన్ 8 న ఫిజికల్ సైన్స్, 10 న బయాలజికల్ సైన్స్, 11 న సోషల్ స్టడీస్, 12 న సంస్కృత/అరబిక్ మొదటి పేపర్, 13 న సంస్కృత, అరబిక్ రెండవ పేపర్ పరీక్ష జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షలు సాఫీగా నిర్వహించుటకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్ష హాలుకు అనుమతి లేదని, ఎలక్ట్రానిక్స్ గాడ్జెస్ కూడా అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

# మహమ్మద్ షబ్బీర్ అలీకి ఆహ్వాన పత్రిక అందజేత



**కామారెడ్డి జిల్లా దోమకొండ, 21 మే (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని మంగళవారం దోమకొండ మండలం అంచనూర్ గౌడ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 25వ తేదీన అంచనూర్ గ్రామంలో జరిగే రేణుక ఎల్లమ్మ ఉత్సవాలకు రావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుకు గౌడ సంఘం ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామస్వామి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు నారా గౌడ్, మాజీ ఎంపీటీసీ బురాని స్వామి గౌడ్, సంఘం నాయకులు రవికుమార్ గౌడ్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి మెకానిక్ యూనియన్ అధ్యక్షులుగా పటాన్ అయూబ్ ఖాన్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 21(ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణపౌటిటో మెకానిక్ ఓనర్స్పహాయూనియన్ అధ్యక్షులుగా పఠాన్ అయూబ్ ఖాన్, ఉపాధ్యక్షులుగా యాదగిరి ఎన్నికైనట్లు యూనియన్ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలో మెకానిక్ ఓనర్స్ ఆధ్వర్యంలో అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికలు నిర్వహించారు. సాధారణ ఎన్నికల లాగానే గుర్తులు కేటాయించి ఎన్నికలు నిర్వహించినట్లు యూనియన్ సభ్యులు రఘురామ్ తెలిపారు. మొత్తం 86 మంది సభ్యులు ఉండగా.. 85 మంది ఓటు హక్కుహావినియోగించుకున్నారు. అధ్యక్ష పదవికి అయూబ్ ఖాన్ కు 61 ఓట్లు ,ఉపాధ్యక్షులుగా యాదగిరికి 57 ఓట్లు పోల్ అయ్యాయి. గెలుపొందిన అభ్యర్థులకు శాలువా, పూలమాలతో సన్మానించిర్యాలీ నిర్వహించారు.

# ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగంగా మిల్లులకు తరలించాలి

## – అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్



**వనపర్తి జిల్లా ప్రతినిధి,మే21(ప్రజా జ్యోతి):** అకాల వర్షాల నేపథ్యంలో వరి కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగంగా మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ ఆదేశించారు. మంగళవారం వీపనగ%శీ%డ్ల మండలంలోని తూంకుంట, పానగల్ మండలంలోని వెంగలయాపల్లి, చిన్నంబావి మండలంలోని చిన్నంబావి, వెల్గొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వేగంగా ట్యాబు ఎంట్రీ పూర్తి చేసి, రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. మిగిలిన ధాన్యం పై టార్పలిన్ లు కప్పి ఉంచాలని, ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## – జిల్లా ఎస్పీ సింధు శర్మ



**సదాశివనగర్, మే 21 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి,ప్రమాదాలను రోడ్డు నివారించాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. మంగళవారం సదాశివనగర్ మండలంలోని మర్కల్ గ్రామం వద్ద సిపిఆర్, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన, శిక్షణ కార్యక్రమాలతో పాటు రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల పట్ల భయం ఉండటం లేదని,తద్వారా ప్రమాదాలకు గురై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందని గమనించి బయటికి వెళ్ళేటప్పుడు తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబం రోడ్డున పడుతుందని తెలిపారు. జిల్లాలోని సదాశివనగర్ మండలం జాతీయ రహదారిలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని,గత సంవత్సరం జిల్లాలో 550 ప్రమాదాలు జరిగాయని అయినా ప్రజలు బయపడడంలేదని,ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుచున్నాయని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి రహదారుల ప్రక్కన గల డాబాలు, హోటళ్ళు, పాన్ షాప్ లు,రిపేర్ షాపులు, ఇతర దుకాణాలు, ప్రజలకు అవగాహన నిమిత్తం ఈ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. తాగి వాహనాలు నడపడం, హెల్మెట్, సేతు బెల్టు పెట్టుకోకప్లోవడం,అతివేగం, ఓవర్ టేక్ చేయడం, సామర్థ్యానికి మించి ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు తమ కళ్లెదుట ప్రమాదం జరిగిన వెంటనే మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి బాధితులకు సహాయ చర్యలు చేపట్టి, వైద్య సహాయం అందించగలిగితే ఒకరి ప్రాణం కాపాడమన్న ఆత్మ సంతృపి కలుగుతుందని,ఆ కుటుంబం కూడా జీవితాతంతం గుర్తు పెట్టుకొని ఆశీస్సులు అందిస్తారని అన్నారు. అదేవిధంగా దైనందిన జీవన శైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పు ద్వారా చిన్న వయస్సులోనే గుండె పోటుకు గురవుచున్నారని , ప్రతి ఒక్కరు సిపిఆర్ పై కనీస అవగాహన కలిగి ఉండడం వల్ల,చుట్టుప్రక్కల గుండె పోటుకు గురైన వారికి వైద్య సహాయం అందేలోపు మనమే సిపిఆర్ చేసి బ్రతికించవచ్చని అన్నారు. సిపిఆర్ లో గుండె పై ఒత్తిడి చేయడం, శ్వాస ఇవ్వడం ద్వారా రక్త ప్రసరణ జరిగి 2,3 రేట్లు బ్రతికే అవకాశముందని అన్నారు. కాగా ప్రమాద సమయంలో, డెలివరీ సమయంలో రక్తం కావలసి ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు బాధ్యతగా రక్తదానం చేయవలసినదిగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఒకరికి ప్రాణాధానం చేయాలంటే మరొకరు రక్తం దాన చేయవలసి ఉంటుందని,ఇప్పుడిప్పుడే ప్రజలలో అవగాహన వస్తున్నదని, స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నారని, రక్తదానం చేయడంలో మన జిల్లా ముందున్నదని అన్నారు. అంతకుముందు జాతీయ రహదారుల అధికారులు, పోలీసులు ట్రాఫిక్ రూల్స్ పై, వైద్యాధికారులు సిపిఆర్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, ఫిజికల్ గా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ కాజల్, యెల్లారెడ్డి డీఎస్పీ, శ్రీనివాసులు,రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, సిఐ సంతోష్ కుమార్, ఎస్సై ఎన్ రాజు ,వైద్యాధికారులు డా. ఆస్మా అఫ్సిన్,డా.తేజస్విని,ఏఎస్ఐ లు గంగాసాగర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎన్ఆర్ మెమోరియల్ స్కూల్లో షీ టీమ్ అవేర్నెస్ ప్రోగ్రాం

## – విద్యార్థులకు సూచనలు చేసిన అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్






**నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి)** రియల్ స్కూల్లో మంగళవారంనిర్వహించినటువంటి షి టీం ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం కి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ హాజరయ్యారు, ముందుగా 30 మంది అబ్బాయిలతో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ షి టీం ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి అబ్బాయిలకు పలు సూచనలు అందించారు , అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు , అమ్మాయిల పట్ల పట్ల ఎలాంటి దు–రుసుగా ప్రవర్తించిన వాళ్లకు లవ్ చేస్తున్నట్టు ఇబ్బంది పెట్టిన షి టీమ్ కి వచ్చే ఫోన్ల ద్వారా మిమ్మల్ని తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో హాజరు పరిచి కేసులు చేయడం జరుగుతుందని అందుకు అమ్మాయిల పట్ల మంచిగా ఉండి మీ యొక్క లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలని చెప్పారు , తదనంతరం నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి అందరికీ పోలీసు వ్యవస్థ ఎలా పనిచేస్తుంది దాని మీద అవగాహన కల్పించడం కల్పించారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ ఎస్సై గోవర్ధన్ , షీ టీం ఏఎస్ఐ విజయలక్ష్మి , షీ టీం సభ్యుడు వెంకటయ్య తో పాటు స్కూల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వద్దు

– ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన గ్రామస్తులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే21:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామం నందు కుటుంబ కలహాలతో తమలో తమ ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వవద్దని ఎంపీడీవో జయరాములకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు.ఎంపీడీవో వివరాల ప్రకారం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నడిమింటి పద్మమ్మ భర్త నారాయణ దంపతులకు ఇద్దరు కుమారులు వారిలో ఒకరు పెద్ద కుమారుడు రాములు గౌడ్ మరియు చిన్న కుమారుడు సత్యప్ప గౌడ్ ఇద్దరూ ఒకే గ్రామంలో నివసించేవారు.పెద్ద కుమారుడికి జీవన ఉపాధి కోసం హైదరాబాదుకు కుటుంబంతో అక్కడికి వెళ్ళిపోయారు.చిన్న కుమారుడు వారి అమ్మవారితో నాగిరెడ్డిపల్లి గ్రామంలో నివాసం కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న వ్యవసాయ భూమి మరియు ఇంటి నిర్మాణంలో పెద్ద కుమారుడికి ఎలాంటి ఆస్తులు ఇవ్వలేదు.కావున ఈ సందర్భంగా వారసత్వంగా ఉన్న ఆస్తులను తనకు కూడా ఇవ్వాలని,ఈ అంశాలపై కోర్టు దృష్టికి తీసుకువెళ్లానని అంతవరకు మండల పరిషత్ నాయకులు గ్రామపంచాయతీ అధికారులు తమ కుటుంబ సభ్యులు నిర్మించే ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వవద్దని కోరారు. ఎంపీడీవో వివరణ నాగిరెడ్డిపల్లి లో ఉ స్నటువంటి రాములు గౌడ్ సమస్యను మాకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.దీనిపై విచారణ జరిపి జిల్లా కలెక్టర్ మరియు డిపిఓ కు నివేదిక అందజేస్తామని ఎంపీడీవో తెలిపారు.ఈ అంశాలపై గ్రామంలోని పెద్దలు కూడా స్పందించి న్యాయపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బద్రు నాయక్ మామిడి తోటలో మూడు ముక్కలాట

– భోజనాలు పెట్టి మరి పేకాట ఆడిస్తున్న సత్యం
– మెరుపు దాడి చేసి పట్టుకున్న సీఐ గాంధీ నాయక్
– రూ.34200 నగదు, ఎనిమిది బైక్‌లు,
ముడు ఆటోలు ఒక జీప్ సీజ్ చేసిన రూరల్ పోలీసులు



**మహబూబ్ నగర్ మే 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )** పేకాటరాయుల్లకు భోజనాలు పెట్టి మరి ఆడిస్తుండగా ఆటగాల్లను మహబూబ్ నగర్ రూలర్ పోలీసులు పట్టుకున్నారు. మంగళ వారం రూరల్ మండల పరిధిలోని ధర్మాపూర్ శివారులోని తోళ్ల బండ గుట్ట ప్రాంతంలో డబ్బులు పణంగా పెట్టి పేకాట ఆడుతున్న సమాచారంతో సీ.ఐ గాంధీ నాయక్, ఎస్.ఐ విజయ్ కుమార్ పోలీసు సిబ్బందితో మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. సీఐ తెలిపిన వివరాల మేరకు మాచనపల్లి తండా కు చెందిన బద్రు నాయక్ పొలంలోని మామిడి తోటలో కొంతమంది కలిసి మూడు ముక్కలాట ఆడుతుండగా అక్కడికి వెళ్లిన పోలీసులను చూసి వారు పారిపోవుటకు ప్రయత్నించగా కొంతమందిని అదుపులోకి తీసుకుని వారి నుండి రూపాయలు రూ.34,220/- లు, ఎనిమిది బైకులు, మూడు ఆటోలు, ఒక జీపును సీజ్ చేశామన్నారు. మరికొంతమంది పారిపోగా దొరికిన వారి లో సత్యం అనే వ్యక్తి తోటలో భోజనాలు పెట్టి మరి మూడుముక్కలాట ఆడిస్తున్నట్టు తెలిసిందన్నారు. ఎండి మోయిష్, ఎండి జావిద్ ఖాన్, గంజి సురేష్, మ్యాదరి యాదయ్య, సున్నాల యాదగిరి, కురువరాజు, పెట్ల మహేష్, జవాజి ఆంజనేయులు, గొల్ల హనుమంతు, కడావత్ హరి కిషన్, పద్మ శ్రావణ్, కురువ నవీన్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## నవాబుపేట్ మండల పరిధిలో హ్యూమన్ చైల్డ్ వెల్ఫర్ డిపార్ట్మెంట్ సర్వే



**నవాబుపేట్ మే 21 ( ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలోని మాదిరెడ్డి పల్లి చించల్పేట్ గ్రామాలలో మంగళవారం హ్యూమన్ మరియు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో డిడబ్ల్యు జ్యోతి పద్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రిజిస్టర్ సర్వే చేసే వాళ్ళము ఈ సంవత్సరం ఆన్లైన్ సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేలో హెల్త్ డిపార్ట్మెంట్ రివ్యూ అంగన్వాడి ఆశ వర్కర్ల యొక్క రిజిస్టర్లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వెంకటేశ్వర్, సూపర్వైజర్ శాలిని, హ్యూమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కమిషనర్ టీం, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొనడం జరిగింది.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన యువ నాయకుడు వేణు పట్వారి



**బషీరాబాద్ మే 21 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం నవాంద్గి గ్రామానికి చెందిన పోషమ్మ అనే వృద్ధురాలు మంగళవారం రోజు మరణించడం జరిగింది,ఇట్టి విషయాన్ని వేణు పట్వారికి తెలియజేయడంతో వారు వెంటనే పోషమ్మ కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు 5000 రూపాయలు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రతాపరెడ్డి, భీమ్ రెడ్డి,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకులు రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు



**పరిగి, మే 21 : (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం పరిగి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం కాంగ్రెస్ నాయకులు వికారాబాద్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు జగన్, సీనియర్ నాయకులు పరిగి మాజీ జడ్పిటిసి సభ్యులు పి. చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో



**కొడంగల్ మే 21 ప్రజా జ్యోతి న్యూస్ :** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనుల్లో నాణ్యత పాటించాలని జిల్లా విద్యాధికారి రేణుక దేవి అధికారులను ఆదేశించారు. ంగళవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలో ని ప్రాథమిక పాఠశాల పాత కొడంగల్, లో అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా చేపడుతున్న పనులను జిల్లా విద్యాధికారి రేణుక దేవి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిపాఠశాలల ఆవరణలో చేపట్టిన పనులను పరిశీలిస్తూ మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలు అయిన మంచి నిటి సౌకర్యం, టాయిలెట్స్ మరమ్మతులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులను మంజూరు అయిన నిధుల ద్వారా పక్కగా పనులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ %ఎతీజూ% శ్రీనివాస్ గ్రామస్థులు రాములు బుగ్గయ్య వెంకటయ్య మున్సిపల్ సిబ్బంది ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం..!

– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**నందిగామ, మే 21 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ గ్రామ శివారులో ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ షాద్నగర్ నియోజకవర్గ ప్రజలందరిపై శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.





# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం..!

## - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, మే 21 (ప్రజాజ్యోతి)** దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమించేందుకు రాజీవ్ గాంధీ కీలక నిర్ణయాలను తీసుకొచ్చారని అన్నారు. అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా ఎంపికయ్యారని, ఆయన చేసిన సేవలు మ-రువలేవని మరువలేని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఎంపీటీసీలు కుమార్ గౌడ్, బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవికి సమర్థుడు వీర్లపల్లి శంకర్

## - ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కాలని ప్రత్యేక ప్రార్థనలు
## - కొత్తూర్ కో-ఆప్షన్ మెంబర్ విజయపాల్ రెడ్డి

**నందిగామ, మే 21 (ప్రజాజ్యోతి):** షాద్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బడుగు బలహీన వర్గాల నుండి తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రజల కోసం అనునిత్యం సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజల మధ్య ఉంటున్నారని, మంత్రివర్గ విస్తరణలో షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ కు మంత్రి పదవి దక్కాలని కొత్తూరు కో ఆప్షన్ మెంబర్ విజయపాల్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



# మొక్కలు ఎండిపోకుండా నిరంతరం పర్యవేక్షించాలి

## - ఎంపీడీవో నరేందర్ రెడ్డి



**యాచారం, మే 21 (ప్రజాజ్యోతి):** ఏపుగా పెరిగిన ప్రతి మొక్క ఎండిపోకుండా నిరంతరం మొక్కలను పర్యవేక్షిస్తూనే వాటిని సంరక్షించాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్తలో బుధవారం మొక్కల పెంపకం తీరుతోపాటు నర్సరీల అభివృద్ధిని ఎంపీడీవో పరిశీలించారు. వేసవిలో క్రమం తప్పకుండా మొక్కలకు నీరు అందించాలని అన్ని రకాల మొక్కలు అందుబాటులో ఉంచాలన్నారు. వర్షాకాలం ఆరంభం వరకు నిర్దేశత లక్ష్యం కన్నా అధికంగా మొక్కలు నాటేందుకు సిద్ధం కావాలని సూచించారు. వర్షాకాలంలో వీలైన అన్నిచోట్ల మొక్కలు నాటేందుకు త్వరితగతిన మొక్కల పెంపకాన్ని చేపట్టాలని ఎంపీడీఓ పేర్కొన్నారు. ఎంపీడీవో వెంట పలువురు అధికారులు ఉన్నారు.

# కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ భార్య ధర్నా

**సిద్దిపేట(కొమురవెల్లి) ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎదుట మంగళవారం సాయంత్రం కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు భార్య కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఎస్సై భార్య మానస తెలిపిన వివరాల ప్రకారం. కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు తనను గత పది సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారని . గత రెండు సంవత్సరాల నుంచి మరో మహిళతో కలసి వివాహేతర సంబంధం పెట్టుకోని రెండవ పెళ్లి చేసుకున్నాడని ఆరోపించారు.తన ఇద్దరి పిల్లలను తనకు దూరం చేసి మరో సంసారం చేస్తూ తనకు అన్యాయం చేస్తున్నాడని తెలిపింది.ఇద్దరు పిలల్లని తీసుకెళ్లి ఎస్ఐ నాగరాజు విడాకులు ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఈ విషయంలో పోలీసు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఎస్సై రెండు భార్య వల్ల తన కుమారులకు ప్రాణహాని ఉ ందని తెలిపారు. తన పిల్లలను తనకు అప్పజెప్పి కొమురవెల్లి ఎస్సై నాగరాజు పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.తనకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని తెలిపారు. కాగా కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు సెలవులో ఉన్నారని తెలిసింది.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## - ఏఈ సందీప్ కుమార్

**యాచారం, మే 21 (ప్రజాజ్యోతి):** క్రింద తెలిపిన ఫీడర్ల పరిధిలో నేడు గురువారం మూడు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏఈ సందీప్ కుమార్ బుధవారం పేర్కొన్నారు. విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో చెట్ల కొమ్మలను తొలగించనుండడంతో విద్యుత్ సౌకర్యానికి అసౌకర్యం కలగనున్నట్లు పేర్కొన్నారు. 11 కెవి మంతన్ గౌరెల్లి ఫీడర్ పరిధిలో, 11 కెవి చింతపట్ల ఫీడర్ పరిధిలో రెండు గ్రామాల ఫీడర్ల పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు. ఇరు గ్రామాల్లో విద్యుత్ మరమ్మతుల కోసం విద్యుత్ వినియోగదారులు ఇందుకు సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,మే21(ప్రజాజ్యోతి):** భారతదేశపు గొప్ప కుమారుడు'రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.మంగళవారం నాడు నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ గారు,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని,యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడుగా నిలిచే నాయకుడు అని అన్నారు.ఓటింగ్ వయస్సును తగ్గించడం,పంచాయతీరాజ్,టెలికాం %ం% ఐటీ విప్లవం మరియు స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడం వంటి బహుళ జోక్యాల ద్వారా - 21వ శతాబ్దంలో భారతదేశాన్ని మార్చారు,వారి అమరవీరునికి మా వినయపూర్వకమైన నివాళులు రోజు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళల అధ్యక్షులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# స్వయం ప్రకాశితాలుగా విరాజిల్లుతున్న నేటి తరం

## - యువకుల కృషితో భారత్ వికసిత్ భారత్‌గా మారబోతోంది
## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి




**ఘట్‌కేసర్ ప్రజా జ్యోతి మే 21:** దేశంలో పట్టభద్రులు కేవలం ఉద్యోగులుగా మాత్రమే మిగిలిపోవడం కాదు,స్వయం ఉపాధిని పొందుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మరియు సమాజానికి గణనీయంగా తోడ్పాటును అందించడం అభినందనీయం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బిజెపి భువనగిరి అసెంబ్లీ ఇంచార్జిగా ప్రచారం నిర్వహిస్తున్న ఆయనకు భువనగిరి రూరల్ మండలం వడాయిగూడెంలో శెట్టి వంశి, బబ్బురి మధు, వట్టిపల్లి రమేష్,శెట్టి పవన్ అనే యువ పట్టభద్రులు ఎటువంటి వంట మాస్టర్లు, కార్మికులు లేకుండా స్వయంగా హోటల్ ను నిర్వహిస్తున్న అంశం తన దృష్టికి రాగానే వారి సొంత కాళ్లపై నిలబడి సగర్వంగా పనిలో దైవాన్ని చూసుకుంటూ హోటల్ ను నడుపుతున్న వారిని చూసి సమాజంలో అనేక నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడే యువత ఆదర్శంగా తీసుకోవాలి అని అభినందించారు అదే విధంగా వారిని సన్మానించడం జరిగింది.

# బెల్ట్ షాపులు బంద్ చేయకుంటే తాట తీస్తా

## - బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతాం..
## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్ నగర్, మే 21(ప్రజాజ్యోతి):** గత కొన్ని రోజులుగా ఫరూఖ్ నగర్ మండలం కంది వనం గ్రామంలో బెల్ట్ షాపులు బంద్ చేయాలని గ్రామంలోని యువత, చిన్న పిల్లలు చేపట్టిన దీక్షకు అధికారులు దిగి వచ్చి బెల్ట్ షాపులు మూయించడం చాలా సంతోషకరమైన విషయం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి కందివనం గ్రామానికి వెళ్లి బెల్ట్ షాపులు బంద్ చేయించిన యువకులకు, మైనర్ బాల బాలికలకలు అయిన పి నవీన్, సుశాంత్, అఖిల్, కార్తిక్, పూజ, అనూష, రాంచరణ్, ఆనంద్ తదితరులకు విష్ణువర్ధన్ రెడ్డి షాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. అయిదు సంవత్సరాల బాలుడి నుండి 90 ఏళ్ల ముసలవ్వ కూడా గ్రామాల్లో బెల్ట్ షాపులు బంద్ చెయ్యాలని కోరుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు నెల రోజుల్లో పూర్తి స్థాయిలో బంద్ పెట్టాలని విష్ణువర్ధన్ రెడ్డి అల్టిమేటం జారీ చేశారు.లేని పక్షంలో భాజపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు.కుటుంబంలో కుటుంబ యజమాని మధ్యానికి బానిస కావడం వల్ల కుటుంబం ఛిద్రం అవ్వడమే కాకుండా కుటుంబంలో ఉన్న చిన్న చిన్న పిల్లలు విద్యాభ్యాసానికి దూరం అవుతున్నారని అన్నారు. నెల రోజుల్లో బెల్ట్ షాపులు బంద్ చేయకుంటే మా కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బిజెపి సీనియర్ నాయకులు విజయ్ బాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, పసుల నర్సింహా యాదవ్, బల్వంత్ రెడ్డి, ఆకుల ప్రదీప్, లక్ష్మీకాంత్ రెడ్డి, చేగు సుధాకర్, బోయ అశోక్, భీమయ్య, నరేందర్ రెడ్డి, కృష్ణ, రమేష్, మహేందర్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నమ్మకద్రోహం చేస్తే ప్రజలు ఊరుకోరు: బూర నర్సయ్య గౌడ్



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నమ్మకద్రోహం చేయాలనుకుంటే మీ రాజకీయ భవిష్యత్తు అంధకారమవ్వక తప్పదు అని బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి పదవి శాశ్వతం కాదు.. ప్రజల కోసం చేసే పనులే శాశ్వతం గెలిచాక .. ప్రజలకు ఇచ్చిన హామీలపై ముఖ్యమంత్రి మాటలు మర్చుతున్నారు. అని ఈ సందర్భంగా అన్నారు. మేనిఫెస్టోలో ప్రజలకు హామీలిచ్చి అమలు చేయకుండా, ప్రజలే చేస్తారులే అనుకుంటే.. రాజకీయంగా కాలగర్భంలో కలవక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులు సుమారు రూ. 7 వేల కోట్లు పెండింగులో ఉన్నాయి. విద్యార్థులు ప్రైవేట్ కాలేజీల్లో సర్టిఫికెట్ల కోసం వెళ్తే ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు రాలేదని ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు చెబుతున్నాయి. అని అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు ఫీజులు కట్టలేక చాలా మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్న దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే సుమారు రూ. 4 వేల కోట్లు పాత కాంట్రాక్టుల బిల్లులు చెల్లించారు.గత ప్రభుత్వం విడుదల చేయాలనుకున్న రైతుబంధు నిధులు రూ. 7 వేల కోట్లు ప్రభుత్వ ఖజానాలో మిగిలి ఉంటే.. అందులో రూ. 4 వేల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన కాంట్రాక్టుల బిల్లుల కోసం మళ్లించారు. కాని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించేందుకు మనసు రాలేదు ఈ ప్రభుత్వానికి అని అన్నారు రాష్ట్రంలో సుమారు 15 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు కాలేజీల్లో చదువుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పాత కాంట్రాక్టులకు బిల్లులు ఇస్తోంది తప్పితే..ఫీజు రీయింబర్స్ మెంట్ బిల్లులు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. కాంగ్రెస్ సర్కారు కాంట్రాక్టులకు బిల్లులు చెల్లించేది.. కేవలం హైకమాండ్ కు ముడుపులు చెల్లించేందుకే.గతంలో ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం రూ. 2 వేల కోట్లకు టోకెన్లు జారీ చేశారు. కాని, నిధులు విడుదల చేయలేదు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో సుమారు రూ. 1400 కోట్లు ఆరోగ్య శ్రీ బకాయిలు పేరుకుపోయాయి. దాదాపు 70-80 శాతం మేర ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీని అమలు చేయలేని దుస్థితి ఎదురైంది. పేద ప్రజలకు వైద్యం సక్రమంగా అందాలంటే పెండింగులో ఉన్న ఆరోగ్య శ్రీ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అని అన్నారు కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రూ. 10 లక్షల ఆరోగ్య శ్రీ కార్డులను వెంటనే పేదలకు అందించాలి. కాంగ్రెస్ పరిపాలన మొత్తం పత్రికల్లో ఫ్రంట్ పేజీలకే పరిమితమైంది.ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన నాలుగు వాయిదాల కరువు భత్యాలు (డీఏలు) ఇంతవరకు గత ప్రభుత్వం చెల్లించలేదు.. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో ఉదాసీన వైఖరి అవలంభిస్తోంది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంతవరకు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పట్టించుకోలేదు.. వారి సమస్యలు వినేందుకు కనీసం అపాయింట్ మెంట్ ఇచ్చింది లేదు.కేంద్ర ప్రభుత్వం తన ప్రభుత్వ ఉద్యోగులకు ఎప్పటికప్పుడు కరువు భత్యాలను (డీఏ) సక్రమంగా చెల్లిస్తున్నది.రాష్ట్రంలో ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది.ఉద్యోగస్తుల ఆరోగ్య స్కీం (హెల్త్ స్కీం), మెడికల్ రీయింబర్స్ మెంట్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టింపు లేకుండా వ్యవహరిస్తోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా దశాబ్ది ఉత్సవాల కోసం సుమారు 500 కోట్ల రూపాయలను ప్రజాధనాన్ని వెచ్చించింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దశాబ్ది ఉత్సవాలంటూ హడావుడి చేస్తోంది.రాష్ట్రంలో యాసంగి సీజన్ లో 55 లక్షల ఎకరాల్లో వరిపంట వేశారు. కోటి 50 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 36 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే సేకరించి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు. అని అన్నారు ముందస్తు వర్షాలతో చాలాచోట్ల వరిధాన్యం తడిసి ముద్దయి-పోయి.. రైతులు నష్టపోయారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదు. రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లు, దొడ్డు వడ్లు అనే తేడా లేకుండా రూ. 500 బోనస్ ఇవ్వాల్సిందే. సన్నవడ్లకు మాత్రమే బోనస్ అంటూ సన్నాయినొక్కులు నొక్కొద్దని హెచ్చరిస్తున్నాం. అని అన్నారు మా డిమాండ్ ను వెంటనే నెరవేర్చకపోతే సరే నేను గుణం పాఠం చెప్పక తప్పదని ఈ సందర్భంగా అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ఆరోగ్య శ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలి. రూ. 10 లక్షల ఆరోగ్య శ్రీ కార్డులను వెంటనే అమలు చేయాలి. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఆన్ లైన్ లో అప్లై చేసుకునేలా వెసులుబాటు కల్పించాలి. ధాన్యానికి బోనస్ ఇవ్వకుంటే బాక్సులు బద్దలవుతాయని హెచ్చరిస్తున్నాం. వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు డీఏను రిలీజ్ చేసి.. పీఆర్సీని ప్రకటించాలి. ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

# ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలి

## - ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్





కూకట్‌పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) : ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపించాలని రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ కోరారు. ఈ మేరకు ప్రతి ఒక్క కార్యకర్త తీన్మార్ మల్లన్న విజయానికి కృషిచేసి ఆయనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భముగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలను బయటికి తీసి రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో అభిమానులను సొంతం చేసుకున్న తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని ముఖ్య నేలను ఆదేశించారు. అలాగే గత ప్రభుత్వం యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసిందని, నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి యావత్తు తెలంగాణ రాష్ట్ర యువతను మోసం చేసిన ఘనత కేసీఆర్ దే నన్నారు. కేంద్రంలో బీజేపీ కూడా గత పదేండ్ల పాలనలో ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేసిందని, బీజేపీ మరియు బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యం వలన యువత తన భవిష్యత్తు కోల్పోయిన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే మెగా డీఎస్సీ ప్రకటించిందని, కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించిందని, ములుగు వైద్య కళాశాల యందు కూడా ఉద్యోగ భర్తీకి ప్రకటన కూడా విడుదల చేసిందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఉద్యోగ ప్రకటనలు ఇచ్చి ఉద్యోగ భర్తీ చేసిన ప్రభుత్వం కూడా కాంగ్రెస్ పార్టీయే కానీ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కావని, కాబట్టి చదువుకున్న పట్టభద్రులందరూ మరోసారి ఆలోచించుకుని తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని కోరారు. తీన్మార్ మల్లన్న కూడా గత కొద్ది సంవత్సరాల నుండి బీఆర్ఎస్ప్రభుత్వ అక్రమాలను, అన్యాయాలను ప్రశ్నిస్తే కావాలని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్న మీద ఎన్నో అక్రమ కేసులు పెట్టిందని, అక్రమ అరెస్టులకు మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని నిలబడ్డ వ్యక్తి మల్లన్న కావున పట్టభద్రులందరూ కూడా మే 27 న హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# అనుమతులు లేని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, సంతోష్






కూకట్‌పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) : కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ మండలాల్లో ప్రైవేట్ కార్పొరేట్ గుర్తింపు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్య హక్కు చటాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.కార్తీక్, రాథోడ్ సంతోష్ డిమాండ్ చేస్తూ కూకట్ పల్లి ఎం ఇ ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఒకటి నుండి ఏడవ తరగతి వరకు పర్మిషన్ తీసుకొని 8, 9, 10 వ తరగతి గదులు నడిపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూకట్ పల్లి కుత్బుల్లాపూర్ మండలాల్లో గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు అకాడమీకేర్ ప్రారంభం కాకముందే అడ్మిషన్ పేరిట విద్యార్థుల నుండి లక్షల రూపాయలు దోపిడీ చేసుకుంటున్న విద్య అధికారులు మాత్రం స్పందించటం లేదన్నారు. జిల్లా, మండలాల వ్యాప్తంగా పాఠశాల బిల్డింగ్స్ అపార్ట్మెంట్ లలో, డబల్ బెడ్ రూమ్ లలో పాఠశాలలు పెట్టుకున్న కూడా విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా ఇష్టాని పర్మిషన్ కూడా ఇస్తున్న విద్య అధికారులు. విద్య హక్కు చట్టం ప్రకారం పేద, బడుగు, బలహీన విద్యార్థులకు 25 శాతం ఉచిత నిర్బంధ విద్య కేటాయించవలసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక బ్రాంచ్ పై పర్మిషన్ తీసుకొని కార్పొరేట్ విద్యాసంస్థలు నాలుగు నుండి పది విద్యాసంస్థలు నడుపుతున్న పట్టించుకోని విద్యాధికారులు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థల్లో విద్య హక్కు చటాన్ని పటిష్టంగా అమలు చేయాలని లేనిపక్షంలో విద్య హక్కు చట్టాన్ని అమలు చేసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కుకట్ పల్లి మండల కార్యదర్శి కార్తీక్, మండల ఉపాధ్యక్షుడు మహేశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

# బస్తి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

## - పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు చంద్రారెడ్డి



కూకట్‌పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) : పాపిరెడ్డి నగర్ బస్తి సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి చేస్తామని పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు . మంగళవారం పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నెంబర్ 3 సి బ్లాక్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు స్థానికులతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్.భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, బస్తి వాసులు జి.బి కన్నారావు, వనం ఆంజనేయులు, సజ్జన యాదగిరి, తాటి కిరణ్, ఎం కనకారెడ్డి, వెంకటేశ్వరరావు, సంపత్ రెడ్డి, శ్రీనివాస్ , కేశవరెడ్డి, రాము గౌడ్, దామోదర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి, దేశ సమైక్యత కోసం

# పాటుపడిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ

– నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్

– సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం



**కూకట్‌పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) :** భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి డివిజన్ రాజీవ్ సర్కిల్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పిన్న వయస్కుడిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్ధవంతంగా సుస్థిరపాలన అందించిన రాజకీయ నాయకుడిగా రాజీవ్ గాంధీ చరిత్రలో నిలిచారని, రాజకీయాలంటే ఇష్టం లేకపోయినా ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోయే విధంగా శాస్త్ర సాంకేతిక రంగ వృద్ధికి ఊతమిచ్చారని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దివంగత రాజీవగాంధీ దేశానికి చేసిన సేవలు ఎన్నడూ మరువలేనివని, విద్యార్థులకు సాంకేతిక విద్యను నేర్చుకునేలా చేసింది రాజీవ్ గాంధీయేనని, సాంకేతిక విప్లవం ద్వారా భారత దేశాన్ని, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన రాజీవగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గంధం రాజు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, మేకల రమేష్, అరవింద్ రెడ్డి, ఫణి కుమార్, గిడుగు అప్పారావు, విట్టల్ రెడ్డి, రామారావు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, రేష్మ, స్వరూప, గోపాల్ చౌదరి, శేఖర్ గజానంద్, అశోక్, అరవింద, ప్రణతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

– పూలమాలలు వేసి నివాళులర్పించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు




**కూకట్‌పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) :** భారత దేశ మాజీ ప్రధాని,భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ లోని ప్రగతి నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, దీనబందు కాలనీ సర్కిల్ వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి కూకట్ పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**మల్కాజిగిరి,మే21, (ప్రజాజ్యోతి):** ఆనంద్ బాగ్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్ ల పరిధిలో మరమ్మతు పనులు,చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా బుధవారం విద్యుత్ సర ఫరా నిలిపి వేయనున్న ట్లు సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆర్కే నగర్ ఫీడర్ లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు (గంటన్నర) ఆర్కే నగర్, చాణక్యపురి కాలనీ అలాగే కృపానంద్ ఫీడర్ లలో మరమతుల కారణంగా సాయంకాలం 3 గంటల నుండి 4:30 గంటల వరకు (ఒక గంట 30 నిమిషాలు), వెస్ట్ ఆనంద్ బాగ్, కృపానంద్ అపార్ట్ మెంట్, ఏడిఆర్ హాస్పిటల్ వెనకాల తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు. ఈ అసౌక ర్యాన్ని గమనించి విద్యుత్ వినియోగదా రులు తమ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

– బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆలంపల్లి రామకోటి

– బీసీ విద్యార్థి యువజన సంఘం అధ్యక్షులు అనంతుల రామమూర్తి గౌడ్



**ఇబ్రహీంపట్నం, మే 21 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీలకు 20 శాతం నుండి 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆల్లంపల్లి రామకోటి, బీసీ విద్యార్థి యువజన సంఘం అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామకోటి, బీసీ విద్యార్థి యువజన సంఘం అధ్యక్షులు అనంతుల రామ్మూర్తిగౌడ్ ఆధ్వర్యంలో విద్యానగర్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలో అన్ని రాష్ట్రాల్లో బీసీలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు పెంచుతామని కులగణన జరుపుతామని విద్యా, వైద్య ఉద్యోగ, రాజకీయ, రంగాలలో తగు రిజర్వేషన్లు కల్పిస్తామని బడ్జెట్లో వాటా కల్పిస్తామని ,ప్రకటిస్తుంటే ఈ రాష్ట్రంలో మాత్రం ఎన్నికల వాగ్దానంలో బీసీలను మోసం చేయడానికి వాగ్దానం చేసి గద్దెనెక్కి కులగణనపై స్పష్టత ఇవ్వకుండా నేడు స్థానిక సంస్థల ఎన్నికలు జులైలో నిర్వహిస్తామనడం బీసీలను మోసం చేయడమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కులగణను జరిపి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కులాల వారిగా గణన జరిపి 20 శాతం ఉన్న రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ చెప్పినట్లు కులాల వారీగా గణన జరుపుతామని జనాభా ప్రతిపాదికను రిజర్వేషన్లు పెంచుతామని విద్యా ఉద్యోగ రాజకీయ అంశాలలో కూడా బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన విధంగా రాష్ట్రీయ కాంగ్రెస్ పార్టీ కూడా రాహుల్ గాంధీ మాట మీద జరపాలని విద్య ఉద్యోగ రిజర్వేషన్లు పై ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు.

# కూలీలందరికీ పని కల్పించకపోవడం దుర్మార్గం

– వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య



**యాచారం, మే 21 (ప్రజాజ్యోతి):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పెరుమళ్ళ అంజయ్య చింతపట్లలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న అనంతరం కూలీలకు కార్మిక సంఘం సభ్యత్వ నమోదులను అందజేశారు. అంజయ్య మాట్లాడుతూ.. గ్రామంలో ఎన్నో ఎకరాల భూములున్నా రైతులు పని చేయించుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. పని కోసం దరఖాస్తు చేసుకున్నా కూలీలందరికీ పని కల్పించకపోవడం దుర్మార్గమని పని కల్పించని ఎడల నిరుద్యోగ భృతి ఇవ్వాలని అన్నారు. పే స్లిప్పులు ఇవ్వాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఇప్పటివరకు క్రమంగా పే స్లిప్పులు ఇవ్వలేదని అన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. కూలీలను ఇబ్బంది పెట్టే వైఖరిని ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. వ్యకా సం మాజీ మండల అధ్యక్షులు సిహెచ్ సత్యం, ప్రభాకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ

# సేవలు చిరస్మరణీయం: వెంకటేష్ యాదవ్



**మల్కాజిగిరి, మే 21, (ప్రజాజ్యోతి):** దివంగత భారత ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యా దవ్ అన్నారు. మంగళవా రం భారతరత్న, మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాజీవ్ చిత్ర పటా నికి వారు పూల మాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమం లో వెంకటేష్ యాదవ్ మా ట్లాడుతూ..రాజీవ్ గాంధీ అమలు చేసిన సంస్క రణలు మన దేశాన్ని అభివృద్ధి పథంలో తీసు కెళ్లడంతో పాటు, నేడు మనం అన్ని రంగాలలో ముందుకు వెళ్ళగలుగు తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిరుద్యోగ సమస్యను తగ్గించడంతో పాటు, దేశ రక్షణను పెంపొందించ వచ్చునని నమ్మిన గొప్ప దార్శనికుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొని యాడారు. దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలు అభి వృద్ధి చెందడంలో రాజీవ్ గాంధీ కృషి ఎంతో ఉంద న్నారు. నేడు ఆయన మన మధ్య లేని లోటు తీర్చలేనిదన్నారు.రాజీవ్ ఆశయాల సాధనకు కాంగ్రె స్ పార్టీ శ్రేణులు నిరంత రం కృషి చేయాలని ఆయ న పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు జీవన్ వీ సతీష్ కుమార్,బి కే శ్రీని వాస్, సంతోష్ రాందాస్, ఆనం ద్ బాబు, శంకర్ రావు, ఫరీద్, కన్నా, పార్థ సారథి, నరేష్, అజమ్, ఇస్తారి, సాయిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సమీక్షా సమావేశం



**దోమ మే 21(ప్రజా జ్యోతి) :** మండలంలోని అన్ని పాఠశాల ల అమ్మ ఆదర్శపాఠశాల కమిటీలతో సమీక్ష సమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేష్ బాబు అధ్యక్షత న జిల్లా పరిపాలన అధికారి కలెక్టర్ ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో కేటాయించిన పనులన్నీ ఈ నెల చివరిలోగా పూర్తిచేయాలని, పనులకు సంబందించి డబ్బులు 25% మొదటి విడతలో ఏఏపిసి అకౌంట్ లలో జమకావడం జరిగిందని,దశలవారిగా జరుగుతున్న పనుల యొక్క ఫొటోస్ ఏఏపిసి యాప్ లో నమోదుచేయాలని అప్పుడే ఎంబి జనరేట్ అవుతుందని,పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ క్లాత్ వచ్చిందని,వాటిని త్వరగా కుట్టించి త్వరగా పాఠశాలలకు అందివ్వాలని, ఈ పనుల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిశ్చందర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు విధిగా తమ పాఠశాలలు సందర్శించి తమకు కేటాయించిన పనులు ఈ నెల చివరి లోగా 100% పూర్తిచెయ్యాలని,ప్రస్తుతం వరకు పూర్తి చేసిన పనులకు సంబందించి డబ్బులు ఇవ్వాలని,ఈ పనులు వేగవంతం చెయ్యాలని,యూనిఫామ్ లు కూడా త్వరగా కుట్టి,విద్యార్థులకు పంపిణి అయ్యేవిదంగా చూడాలని సూచించారు.సమావేశం అనంతరం దోమ స్థానిక పాఠశాలల్లో ఏఏపిసి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫిసర్ హనుమంత్ రావు మండల విద్యాధికారి హరిశ్చందర్,ఏఈ మహేష్,ఏపీఓ, ఏపియం సురేష్,వివిధ పాఠశాలల జిహెచ్ యం లు,ప్రధానోపాధ్యాయులు,ఏఏపీసి ఛైర్ పర్సన్ లు,వీఓలు,సీఆర్పీలు పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రామంలో జిల్లా స్థాయి రూరల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**దోమ మే 21(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం లో మే 21 నుండి జూన్ 02 వరకు నిర్వహించే జిల్లాస్థాయి రూరల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ 2024 ప్రారంభోత్సవానికి క్రీడాకారుల ఆహ్వానం మేరకు హాజరై కొబ్బరి కాయ కొట్టి,ఇరు జట్ల సభ్యుల ముఖ పరిచయం అనంతరం టాస్ వేసి ప్రారంభించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో లింగయ్య, మల్లేష్, శివకుమార్, నరేష్,కేశవులు, మహేందర్, క్రికెట్ అసోసియేషన్ టీం, క్రీడాకారులు, యువకులు, గ్రామ-స్తులు పాల్గొన్నారు.

# ఆరెపల్లిలో అక్రమ ఇసుక సీజ్

**పాపన్నపేట,మే 21(ప్రజాజ్యోతి):** పాపన్నపేట మండలంలోని ఆరెపల్లి గ్రామంలో మంజీరా నది నుండి అక్రమంగా తరలిస్తున్న సుమారు 45 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేశామని పాపన్నపేట తహసిల్దార్ లక్ష్మణ్ బాబు మంగళవారం తెలిపారు.స్థానిక ఎస్సై నరేష్ తో కలిసి ఇసుక నిల్వచేసిన ప్రాంతాన్ని పరిశీలించారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.



# కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఖాయం

### - బిజెపి నాయకులు తోడుపునూరి వెంకటేశం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో బిజెపి తెలంగాణ 12 స్థానాల్లో విజయ దుందుభి మోగించడం ఖాయమని బిజెపి నాయకులు తొడుపునూరి వెంకటేశం ధీమా వ్యక్తం చేశారు. అటు దేశంలో , ఇటు తెలంగాణ లో భారీ విజయాలు సొంతం చేసుకుంటుందన్నారు. దేశ వ్యాప్తంగా కమలం వికసిస్తుంది. తెలంగాణ లో కాంగ్రెస్ బీ ఆర్ ఎస్ పార్టీల అడ్రస్సు గల్లంతు కావడం ఖాయమని అన్నారు. దేశ ప్రజల ఆకాంక్షల్ని ప్రతిబింపజేసేది మోడీ ప్రభుత్వమే అని అన్నారు. కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీల కు కాలం చెల్లిందన్నారు. భవిష్యత్ మొత్తం బిజెపి పార్టీ దే అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజల ను మోసం చేస్తున్నదని మండి పడ్డారు. హామీలు అమలు చేయక పాలన పడకేసిందన్నారు. మెదక్ లో రఘునందన్ రావు గారు భారీ మెజారిటీతో గెలుస్తారని అని ధీమా వ్యక్తం చేసారు.రానున్నది రామ రాజ్యం అని,బిజెపి ప్రజల ప్రభుత్వం అని పేర్కొన్నారు.



# పోలీసులపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

### - విధినిర్వహణలో ఉన్న పోలీసులపై తిరుగుబాటు చేస్తే చర్యలు తప్పు
### - రూరల్ సిఐ అశోక్ కుమార్





**తాండూర్ మే 21 ప్రజా జ్యోతి:-** విధి నిర్వహణలో ఉన్న ఇద్దరూ పోలీస్ కానిస్టేబుల పై గొడ్డలితో దాడి చేయడంతో పాటు, ప్రభుత్వ ఆస్తి ధ్వంసం చేసిన ఘటనలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు రూరల్ సిఐ అశోక్ కుమార్ వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రోజు అందాజ 6 గంటల సమయంలో బాగాయిపల్లి చౌరస్తాలో డ్యూటీ నిర్వహిస్తున్న ఇద్దరూ బ్లూకోల్ట్ పోలీసులపై దాడి చేసిన సంఘటన చోటు చేసుకుందని చెప్పారు. డ్యూటీ లో బాగంగా యాలాల బ్లూకొల్ట్ పిసి నరేష్, వెంకటేష్ లు పెట్రోలింగ్ నిర్వహిస్తూ బాగాయిపల్లీ చౌరస్తా వైపు వెళ్తుండగా, సమీపంలో కొంత మంది ద్విచక్ర వాహన దారుల మధ్య గొడవ జరుగుతున్నట్లు సమాచారం రాగా అక్కడికి చేరుకున్న కానిస్టేబులపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ సిఐ అశోక్ కుమార్ చెప్పారు. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయంటూ రెండు ద్విచక్ర వాహనాలకు సంబంధించిన వ్యక్తులు తగాదా పడుతుండగా గమనించిన బ్లూ కోర్ట్ పోలీసు రెండు గ్రూప్ ల వారిని సముదాయించి పంపే ప్రయత్నం చేయగా, ఒక ద్విచక్ర వాహనం వారు వెళ్ళిపోగా మరో ద్విచక్ర వాహనాలపై ఉన్న వ్యక్తులను (నలుగురు మగవారు, ఒక ఆడ వ్యక్తి, ) కూడా అక్కడినుండి వెళ్లిపోవాలని సూచించగా, వారు అక్కడినుండి వెళ్ళిపోకుండా పోలీసులపై ఘర్షణకు దిగారని అక్కడ వీధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్లు తెలిపినట్లు సిఐ వివరించారు.. మీరు ఎవడ్రా మమ్మల్ని ఇక్కడి నుండి పొమ్మని చెప్పడానికి మీరెవ్వర పోలీసు లంజా కొడుకులారా" అని బూతు మాటలు తిట్టినట్లు పోలీస్ కానిస్టేబులు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. మద్యం సేవించి డ్యూటీలో ఉన్న పోలీసులపై దౌర్జన్యం చేయడంతో మద్యం సేవించారని బ్రీత్ అనలైజర్ తో చెక్ చెయ్యడానికి ప్రయత్నించగా, రామ్ చందర్ అనే వ్యక్తి నరేష్ అనే కానిస్టేబుల్ నుండి బ్రీత్ అనలైజర్ ని గుంజుకొని నరేష్ కానిస్టేబుల్ పై దాడిచేసే ప్రయత్నంలో నరేష్ తప్పించుకొనగా నర్సిములు అనే వ్యక్తికి తగిలి తలకు రక్తపు గాయం అయ్యాయని చెప్పారు. నర్సింలు అనే వ్యక్తి బ్రీత్ అనలైజర్ ని కిందపడేసి డ్యామేజ్ చేశాడని . పోలీస్ కానిస్టేబుల్ ఇచ్చిన సమాచారం మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అంతే కాకుండా పవన్ కుమార్ అనే నేరస్థుడు, చెట్లు నరికేందుకు తీసుకు వచ్చిన గొడ్డలిని మహిపాల్ అనే వ్యక్తి నుండి లాక్కొని పోలీసుల పై దాడి చేసి చంపుటకు ప్రయత్నించగా, గ్రామస్తులు అడ్డుపడి విడిపించి కాపాడినట్లు సీఐ వివరించారు.ఇట్టి విషయంలో నేరం చేసినటువంటి జుట్టు పవన్ కుమార్ 24 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్, నాగులపల్లి గ్రామం, పెద్దెముల్ మండలం కాగా మాల రామచందర్ 31 సంవత్సరాలు, వృత్తి: మెకానిక్, చెంగోలు గ్రామం, తాండూర్ మండలం మరో వ్యక్తి మాల విజయ్ కుమార్ వయసు : 20 సంవత్సరాలు, వృత్తి: కూలీ, చెంగోలు గ్రామం, తాండూర్ మండలం లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడమైనదని చెప్పారు. ఇందులో నేరస్తులుగా గుర్తించిన నర్సిములు అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

### జనగామ జిల్లా పేర్లు సర్దార్ సర్వాయి
### పాపన్న గౌడ్ జిల్లాగా ప్రకటన చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన
# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమిదిపూర్ నర్సాగౌడ్



**రాయపోల్ మే 21 (ప్రజా జ్యోతి):** జనగామ జిల్లా పేరునుహాసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా మారుస్తామని ప్రకటన చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అహ్మదీ పూర్ నర్సాగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేసినప్పుడు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని రాష్ట్రంలోని గౌడ సంఘాలు డిమాండ్ చేస్తూ ఉద్యమం చేపట్టినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఆ ఆలోచన కేసీఆర్ ప్రభుత్వానికి రాలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా పాలనలో బహుజన రాజ్య స్థాపనలో ఎన్నో పోరాటాలు చేసి పరిపాలన చేపట్టిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ త్యాగాన్ని పోరాటాన్ని గుర్తించి జనగామ జిల్లాకు ఆయన పేరు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయ పాపన్న గౌడ్ జిల్లాగా పేరు పెట్టాలనిహాౌడ సంఘాల నాయకులు చేసిన పోరాట ఫలితంగా గత ప్రభుత్వముహాౌనుకూలంగా స్పందించినప్పటికీ, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం,హాొఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రిహాొ రేవంత్ రెడ్డిని ఒప్పించడంలో ముఖ్యపాత్రహాోషించిన రాష్ట్ర రవాణా శాఖ, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.